నవభూమి
www.navabhoomi.in



# అమరుల,గట్టికొప్పుల ఆశయాలను సాధించాలి : సీపీఎం నేత,మాజీ ఎమ్మెల్యే జూలకంటి



**మిర్యాలగూడ నవభూమి, జూలై 30:-** అమరుల, సిపిఎం సీనియర్ నాయకులు గట్టికోప్పుల రాంరెడ్డి ఆశయ సాధనకై కార్యకర్తలు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. గట్టికోప్పుల రామ్రెడ్డి ఆరో వర్ధంతి సందర్భంగా మండలంలోని తడకమల్ల గ్రామంలో ఆయన విగ్రహానికి స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడకమల్ల గ్రామానికి సుదీర్ఘకాలంగా సర్పంచిగా పనిచేసి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రజా రవాణా విద్య వైద్య తరంగాలు అభివృద్ధి కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ఆస్పత్రులు నిర్మించారని చెప్పారు. మిర్యాలగూడ డివిజన్లో పార్టీ నిర్మాణం కోసం ఆయన ఎంతో కృషి చేశారని చెప్పారు. నిత్యం పేద ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. ఆయన చూపిన మార్గాన్ని కార్యకర్తలు ఆచరణలో అమలు చేసి ఆశయాలను నెరవేర్చాలని కోరారు. పేద ప్రజల కోసం నిరంతరం ఎర్రజెండానే పోరాటాలు చేస్తుందని అన్ని వర్గాల ప్రజలు ఎర్రజెండాకు అండగా నిలబడాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పరశు రాములు, సీనియర్ నాయకులు గాదె పద్మ, మాజీ సర్పంచ్, చినగని సైదమ్మ, వెంకటయ్య, సీనియర్ జర్నలిస్టు పుండరాచారి, నాయకులు చౌగాని వెంకన్న, పిల్లుట్ల సైదులు, ఉన్న%శీ% వెంకటేశ్వర్లు, గోవర్ధన, రమణ రెడ్డి, అరుణ, కరిమున్నిసా, పులమ్మ, ఊర్మిళ, శాఖ కార్యదర్శి నగేష్, లచ్చయ్య, పుల్లయ్య, శ్రీను, గుంట శ్రీను కుటుంబ సభ్యులు వినాయక రెడ్డి, వనజాత, శ్రీదేవి, రమాదేవి, జోయ పాల్గొన్నారు.

## అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేద్దాం

### యంసిపిఐ(యు) సూర్యాపేట జిల్లా కమిటీ



**సూర్యాపేట నవభూమి:** యంసిపిఐయూ సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లర్స్ బిల్డింగ్ లో కామ్రేడ్ ఏపూరి సోమన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముందు కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ పార్టీ సభ్యురాలు ఏపూరి పిచ్చమ్మకు రెండు నిమిషాలు సంతాపం ప్రకటించడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న మాట్లాడుతూ మన పార్టీ వ్యవస్థాపక నాయకులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు ప్రారంభమైన సందర్భంగా మన జిల్లాలో ఆగస్టు 8వ తారీఖున రైతాంగ సమస్యలు భూ పోరాటాలు ఓంకార్ పాత్ర అంశంపై రౌండ్ టేబుల్ నిర్వహించాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశాలకు వామపక్ష అఖిలపక్ష పార్టీలను ఆహ్వానించడం జరుగుతుందని కామ్రేడ్ ఓంకార్ ఏపూరు గ్రామంలో జన్మించి ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై చట్టసభలలో ప్రజా సమస్యలను తన సమస్యగా భావించి అనర్గళంగా రెండున్నర గంటలు అసెంబ్లీలో మాట్లాడి అసెంబ్లీ టైగర్ గా పేరుపొందిన ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవాలను సంవత్సరం పాటు నెలకు ఒక కార్యక్రమంగా పార్టీ జిల్లా కమిటీ తీసుకొని పనిచేయాలని అన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ ఎంపీ అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి జ్ఞాపకార్థం ఆత్మకూరు ఎస్ మండలం గట్టిగల్లు గ్రామంలో బచ్చు కోటయ్య మోరపాక ఉగ్రయ్య సహాయ సహకారాల తో విగ్రహ నిర్మాణం కోసం స్థలం కొనుగోలు చేసినందుకు వారికి జిల్లా కమిటీ తరపున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తూ గట్టికలు గ్రామంలో విగ్రహ నిర్మాణ చేయుటకు పార్టీ జిల్లా నాయకత్వం పును కోవాలని ఆ దిశగా అన్ని గ్రామ శాఖలు పనిచేయాలని త్వరగా త్వరగా విగ్రహావిష్కరణకు సహకరించాలని ప్రజలకు ప్రజాతంత్ర వాదులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నక్క శ్రీనివాస్ నలుగురి రమేష్ వేముల పెద్ద నరసయ్య శ్రీరామోజు ఉమేష్ సోమగాని వెంకన్న నూక పంగు వైభవ్ గుంటక నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ కార్మికులకు ఆత్మీయ భరోసాను అందించాలి

### వ్యకాసం నేత ధనుంజయ నాయుడు డిమాండ్



**గరిడేపల్లి నవభూమి:** ఎన్నికల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూమిలేని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 10000 రూపాయల ఆత్మీయ భరోసాను అందిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజుతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటిగా నెరవేర్చడం పట్ల ఆయన హర్షం ప్రకటిస్తూ ముఖ్యంగా ఎలాంటి జీవనాధారం లేని వ్యవసాయ కార్మికులకు తక్షణమే ఆత్మీయ భరోసా అందించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అత్యంత నిరుపేదలైన కేవలం రెక్కాడితే గాని డొక్కాడని దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న వ్యవసాయ కార్మికులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపాలిటీలోనూ అలాగే కార్పొరేషన్లలో కూడా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ స్లం ఏరియాలో జీవనం కొనసాగిస్తున్న అందరికీ జాబ్ కార్డులు ఇచ్చి ఆత్మీయ భరోసా అందించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు ప్రతి మండల కేంద్రంలో గురుకుల పాఠశాలలో నిర్మించి అందులో నిరుపేదలైన వ్యవసాయ కార్మికుల పిల్లలకు నిర్బంధ ఉచిత విద్య అందించాలని వారికి పౌష్టికాహారం అందించి ఆదుకోవాలని కోరారు.

## ఆగస్టు మొదటి వారంలో తల్లి పాల వారోత్సవాలు

### నల్లగొండ డిడబ్లుఓ కృష్ణవేణి



**మిర్యాలగూడ నవభూమి జూలై 30:-** తల్లి పాల ప్రాధాన్యతను మహిళలకు, ప్రజలకు విస్తృతంగా వివరించేందుకు ఆగస్టు మొదటి వారంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించనున్నామని నల్లగొండ జిల్లా మహిళా శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి తెలిపారు. విలేఖరులతో మాట్లాడుతూ ఈ మేరకు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఈ నెల 30న మెమో జారీ చేశారనీ తెలిపారు. తల్లి పాలతో శిశు ఆరోగ్యంగా ఉంటారని, అదేవిధంగా తల్లి క్షేమంగా ఉంటుందని క్షేత్ర స్థాయిలో ప్రజలకు వారం రోజులు చైతన్య పరుస్తు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. చైతన్యం లేని కారణంగా సామాజిక పరిస్థితుల వల్ల తల్లి పాల ప్రాధాన్యతను గుర్తించలేక పోతున్నారని ఆమె తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి, వైద్యారోగ్య శాఖ, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు హాస్పిటల్స్ సహకారం తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఆమె వెంట మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఉన్నారు.

## ఖరీఫ్ సీజన్‌లో యూరియా కొరత రాకుండా

# అధికారులు చర్యలు తీసుకోవాలి

**మిర్యాలగూడ నవభూమి జూలై 30:-** రైతులకు యూరియా కొరత తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో రెండవ వారం బుధవారం నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణిలో నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ పలు శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ పాల్గొన్నారు. వివిధ సమస్యల పరిష్కారం కొరకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు చేరుకొని ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన అధికారులు వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే గత ప్రభుత్వాల కంటే ముందుగానే సాగునీటిని విడుదల చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందన్నారు. ఎరువుల కొరత లేకుండా, బ్లాక్ మార్కెట్ చేయకుండా, ధరలు పెంచ, దుకాణదారులు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా నిరంతరం సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. తమ సమస్య ఏదైనప్పటికీ ప్రజావాణి కార్యక్రమం వద్ద ప్రత్యేక అప్లికేషన్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. సమస్య చెప్తే దరఖాస్తులు వారే నింపి 15 రోజుల్లో సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు కృషి చేస్తారన్నారు. పి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అధికారుల్లో కూడా జవాబుదారితనం పెరిగి సామాన్యులకు మేలు జరుగుతుందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు సేవ చేసేందుకే ఉన్నామని ఈ అంశాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు, ఆర్టీసీ నల్లగొండ రీజనల్ మేనేజర్ కె.జానారెడ్డి, రెవిన్యూ డివిజన్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ, వ్యవసాయ శాఖ ఇంచార్జి ఎడిఎ డి. సైదానాయక్, ఎంవిఐ ఎల్.వీరస్వామి, ఆర్టిసి డిఎం రామ్మోహన్ రెడ్డి, ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, మిర్యాలగూడ వేములపల్లి, మాడ్గులపల్లి తహశీల్దార్లు సురేష్ కుమార్, పావని సరోజ, పుష్పలత, ఎంఇఓ ఎల్.బాలునాయక్, మున్సిపల్ మేనేజర్ జి.జ్ఞానేశ్వరి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, నాయకులు షేక్ అబ్దుల్లా, ఎన్ఎస్ ఐయు జిల్లా అధ్యక్షుడు ఎండీ.ఆరిఫ్ లు పాల్గొన్నారు.





## మరోసారి బ్లాస్టింగ్‌తో

# భయాందోళనలకు గురైన గ్రామ ప్రజలు

- నిరసనగా 167 జాతీయ రహదారిపై అఖిలపక్షం ధర్నా
- అధికారులు వచ్చి వెళ్లిన ఆగని బ్లాస్టింగ్

**గరిడేపల్లి నవభూమి:** గరిడేపల్లి మండలం కీతవారిగూడెం పరిధిలోగల క్రషర్ మిల్ బ్లాస్టింగ్ తో కీతవారిగూడెంలో NH 167 రోడ్డుపై అఖిలపక్షం ధర్నాకు దిగారు. శ్రీనివాస స్టోన్ క్రషర్ మిల్లు నుండి రాత్రి 26వ తారీకు 7:30 సమయంలో క్రషర్ మిల్లు నుంచి వచ్చే అతి భారీ శబ్దాలతో దాని నుండి వెలువడే విషవాయువులతో ఊపిరాడకుండా ప్రజలు ఇబ్బందులకు గురికాగా ఈ విషయమై మండల తాసిల్దార్ కవిత మరియు పోలీస్ సిబ్బంది ఎస్సై నరేష్ కు ప్రజలు ఫిర్యాదు చేయగావెంటనే స్పందించి కీతవారిగూడెం గ్రామానికి వచ్చి పరిశీలన చేసి వెళ్లారు. అనంతరం 28వ తారీకు శ్రీనివాస క్రషర్ స్టోన్ మిల్ మరోసారి బ్లాస్టింగ్ చేశారు. క్రషర్ మిల్ యాజమాన్యం ఏమాత్రం లెక్కచేయకుండా అదేపనిగా బ్లాస్టింగ్ చేస్తున్నందుకు నిరసనగా గ్రామ ప్రజలు అఖిలపక్షం ఏకమై ప్రధాన రహదారిపై 16 7 ధర్నా చేశారు గత రెండు సంవత్సరముల నుండి క్రషర్ మిల్లు కెపాసిటీ పెంచి దానికి కావలసిన రాయిని సేకరించుట కొరకు ఎక్కువ మోతాదులలో పేలుడు పదార్థాలు తెచ్చి బ్లాస్టింగ్ స్థాయిలను పెంచడం వలన చుట్టూ ఉన్న వ్యవసాయ భూములు భూసారములు కోల్పోయి మరియు వ్యవసాయ బోర్లు పూడిపోయి రైతులు తీవ్రమైన నష్టాన్ని చవిచూస్తూ చాలా ఇబ్బందులు పడుతున్నారుపై విషయమై ఎన్నిసార్లు క్రషర్ మిల్ యాజమాన్యులకు విన్నవించుకున్న ఏమాత్రం లెక్కపెట్టకుండా తేదీ 26. 7 2025న సాయంత్రం ఏడు గంటల 30 నిమిషాలకు అతిపెద్ద భారీ శబ్దంతో కూడిన బ్లాస్టు చేయడం వలన ప్రజలు భయభ్రాంతులకు గురి కావడం కాకుండా పేలిన పది నిమిషములకు ఊరు చుట్టూ ఒక రకమైన దుర్వాసనతో విషవాయువులు కమ్ముటం వలన ప్రజలు ఊపిరి పీల్చుకోవడము ఇబ్బందికరంగా మారినది. కావున ఈ విషయమై గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు అఖిలపక్షంగా ఏర్పడి ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ విషయమై మండల రెవెన్యూ అధికారి మరియు ఎస్ఐ వెంటనే స్పందించి పరిశీలించిన కూడా మరుసటి రోజు తేదీ 28 7 2025 న సాయంత్రం





ఏడు గంటలకు యధావిధిగా బ్లాస్టింగ్ చేయడం జరిగింది. దీనిపై చర్యలు తీసుకొనుటకు అధికారులు ఏమాత్రం చర్య తీసుకోపోవడంతో ఈరోజు కీతవారిగూడెం ఎన్హెచ్ 167 రోడ్డుపై గ్రామ ప్రజలు అఖిలపక్షం పార్టీల నాయకులు ధర్నా చేస్తూ నిరసన జరిపారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు. తుమ్మల సైదయ్య, సుందరి వీర రాఘవయ్య, మామిడి వెంకటేశ్వర్లు, కీతా రామారావు, ఎన్ చిట్టిబాబు, బొల్లెపల్లి శ్రీనివాస్, బొమ్మకంటి వెంకయ్య, ఎల్లావుల నారాయణ. ఆవుల సైదులు, ఇండ్ల వెంకటేష్ పాలెల్లి జంగయ్య పెండెం ధన మూర్తి జుట్టుకొండ శ్రీను, జుట్టుకొండ చిన్నబ్బయి, కీత నాగరాజు తెలపాటి నరేష్, పెండెం దనమూర్తి, ముతనేని సంజయ్ బాబు సుంకరి మోహన్ రావు,అమర్ గాని బక్కయ్య, బండారు బిక్షం, చిన్నగాని వెంకటేష్, నర్సింగ్ బుర్రయ్య, పాలుల్లి పెద్ద ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# చేయూత పెన్షన్స్‌లో సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తాం

- ముఖచిత్రంతో చేయూత పెన్షన్లకు పరిష్కారం
- ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు నిర్మాణాలను మొదలు పెట్టాలి
- మున్సిపల్ కార్యకలాపాలు విస్తృత పరచాలి
- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్


**జనగామ నవభూమి ప్రతినిధి:**చేయూత పెన్షన్స్‌లో సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీలో పర్యటించి చేయూత పెన్షన్స్‌లో సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు చేపడుతున్న ముఖచిత్రంతో గుర్తింపు కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో సమావేశం నిర్వహించిమున్సిపల్ కార్యకలాపాలను సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు నిర్మాణాలను వెంటనే చేపట్టా లన్నారు. లబ్దిదారులు మహిళా సంఘాలలో సభ్యులను ఇండ్ల నిర్మాణాలు చేపట్టే విధంగా ప్రోత్స హించాలన్నారు. చేయూత ఫెన్షన్ లబ్దిదారులు ఆందోళన చెందవద్దని అన్నారు. పెన్షన్లలోని వస్తున్న సాంకేతిక సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తామన్నారు. మున్సిపల్ ఆదాయంపెంచేందుకు ప్రణాళిక పరంగా ముందుకు వెళ్లాలన్నారు.



పారిశుధ్య పనులు చేపడుతూ సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, హౌసింగ్ ఇంజనీరింగ్అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఉండడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**జనగామ నవభూమి ప్రతినిధి:** పేద ప్రజలకు అండగా నిలిచి అర్హులైన ప్రతికుటుంబానికి ఇందిరమ్మఇండ్లు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బసుక.శివరాజ్ యాదవ్ కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు న్యాయం జరుగుతున్నదన్నారు. పట్టణంలోని14,15 వవార్డులలో ప్రజా ప్రభుత్వంలో భాగంగా పేద ప్రజలకు అండగా నిలిచి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం. కాంగ్రెస్పార్టీవల్లనే సాధ్యమయింది అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నారు. ప్రతి గ్రామంలో పేదప్రజలు ఏమతమైన, ఏపార్టీ ఏకులం అనేది వివిక్ష లేకుండా అర్హులైనా ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళుమంజూరి చేసిన ఘనచరిత్ర ప్రజాప్రభుత్వమని అన్నారు.. అనంతరం స్థానిక రెండవవార్డులోకళ్ళెం. హరిపితకు ప్రభుత్వం తరుపున మొదటి ఇందిరమ్మఇల్లు కోసం ఒక లక్ష రూపాయల బిల్లు వచ్చిన సందర్భంగా వారికి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేఇస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు,చెంచారపు బుచ్చిరెడ్డి,మాజీ కౌన్సిలర్ గాదేపాక రాంచందర్, వివిధ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజమ్ మల్లోజు గిరి,సంజీవ్రెడ్డి, సీనియర్ కాంగ్రెస్నాయకులుఉదయ్కుమార్,సిద్ధం శివ,వెంకన్న, యూత్కాంగ్రెస్ నాయకులు గూగిళ్ళ.శ్రీధర్,రామగల్ల.అభినయ,రాజు, అరవింద్, వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పశు ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి






**పెన్‌పహాడ్ ప్రతినిధి, జూలై 30(నవభూమి):** పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని జల్మల్ కుంట తండ లో పశు ఆరోగ్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ శిబిరం లో గర్భ కోశ వ్యాధి చికిత్స, చూడి పరీక్షలు మరియు సాధారణ వైద్య చికిత్సలు చేశారు మొత్తం గా 25 గేదలు 5 తెల్ల పశువులకి చికిత్స అందించడం జరిగింది. ఈ శిబిరం లో మండల పశు వైద్యాధికారి డా. ఏ. వెంకన్న, అనంతారం పశువైద్యాధికారి డా.వై. కిరణ్ కుమార్, గడ్డిపల్లి, పానుగోడు పశువైద్యాదీకారులు డా. జయసుధ, డా. శ్రీకాంత్, సిబ్బంది మరియు గోపాలమిత్రలు సైదులు, నగేష్, మహబూబ్ అలీ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మొబైల్ టిబి ఎక్స్‌రే పరికరానికి రూ.18లక్షలు ఇచ్చిన మిర్యాలగూడ మిల్లర్లు


### అభినందించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**మిర్యాలగూడ నవభూమి, జూలై 29:-** టీబీ కేసులను వెనువెంటనే నిర్ధారించేందుకు అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మొబైల్ టిబి ఎక్స్ రే పరికరానికి ఆర్థిక సహాయం అందించిన మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. ఈ మేరకు మిర్యాలగూడ రైస్ మిల్లర్ అసోసియేషన్, జిల్లా రైస్ మిల్లర్లు మంగళవారం కలెక్టర్ చాంబర్లో కలెక్టర్ ను కలిసి ఏఐ టిబి మొబైల్ ఎక్స్ రే మిషన్ నిమిత్తం 18 లక్షల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల వైద్య సేవలకు మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ముందుకు వచ్చి అత్యాధునిక ఏఐ టీబి మొబైల్ ఎక్స్ రే యంత్రాన్ని అందించడం అభినందనీయమన్నారు. ఎక్రే యంత్రం ద్వారా అక్కడికక్కడే రోగికి పరీక్షలు నిర్వహించి టీబీని నిర్ధారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, దేవరకొండ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కేసారవి, రాష్ట్ర రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష్యులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణ చౌదరి(బాబి) ఉపాధ్యక్షుడు గంటా సంతోష్ రెడ్డి, నల్గొండ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ, కార్యదర్శి భద్రాద్రి ఉన్నారు.

## పెరటి తోటల పెంపకంపై అంగన్వాడీ టీచర్స్‌కి అవగాహన

**గరిడేపల్లి నవభూమి:** కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి శాస్త్రవేత్తలు బుధవారం రోజు గరిడేపల్లి మండల పరిధిలోని 74 అంగన్‌వాడి సెంటర్ టీచర్స్ కు పెరటి తోటల పెంపకం పై శిక్షణ మరియు అవగాహన సదస్సు కేవికె లో నిర్వహించామని సీనియర్ సైంటిస్ట్ హెడ్ డి.నరేష్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అంగన్వాడీ టీచర్స్ కు గ్రామీణ ప్రాంతం లో ఉన్నా మహిళలు మరియు పిల్లలలో పోషక ఆహార సమస్యలు మరియు దానికి అవసరమైన అన్ని రకాల పోషక విలువలుగల పెరటి తోటల పెంపకం పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉద్యాన శాస్త్రవేత్త సీ.హెచ్.నరేష్, విచ్చేసిన సిబ్బందికి పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అవసరమైన పోషకాలతో సమృద్ధిగా ఉండే పెరటి తోటల పెంపకం ఎలా ప్లాన్ చేయాలో వివరించారు మరియు తగిన పంటలను ఎంచుకోవడం, చిన్న స్థలాలను సమర్థవంతంగా ఉపయోగించడం వంటి విషయాలు తెలిజేశారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త శ్రీమతి ఎన్.సుగంధి, మహిళలు మరియు చిన్న పిల్లలకు పోషక ఆహారం సమృద్ధిగా అందించేలా చర్యలు చేపట్టాలి తెలిపారు. అనంతరం 9 రకాలు కలిగిన కూరగాయల సీడ్ కిట్స్ ను విచేసిన అంగన్వాడీ టీచర్స్ కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజుర్నగర్ వెంకట లక్ష్మి మరియు గరుడేపల్లి మండల ఇంచార్జ్ రేవతి, కేవీకే శాస్త్రవేత్తలు డా. పి. అక్షిత్ మరియు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడిగా ఫకీరు యాదిరెడ్డి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 30:** భూదాన్ పోచంపల్లి మండలంలోని జగత్ పల్లి గ్రామానికి చెందిన పక్కిరి యదిరెడ్డిని పోచంపల్లి మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడిగా నియమిస్తున్నట్టు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు మరీ నర్సింహారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ ఉంది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన అన్నారు. కిసాన్ సెల్ విభాగం ద్వారా మారుతున్న వ్యవసాయ పద్ధతులను వ్యవసాయంలో ఆధునికరణ పట్ల అవగాహన కల్పించడంతోపాటు ప్రభుత్వం అందజేస్తున్న పథకాల మీద రైతులకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తన పదవికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో వీరితోపాటు జిల్లా నాయకులు తడక వెంకటేష్, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, భారత లవ కుమార్, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నోముల మమత బసవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య , అని రెడ్డి జగన్ రెడ్డి, చింతల శ్రీశైలం,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మర్రి రాజిరెడ్డి, మండల నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి బొబ్బల జితేందర్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్,ఈట్టమని మహేష్ యాదవ్, సామల సుధాకర్ రెడ్డి ,మేకల సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ డిపోలో ఇపికె, ఓఆర్ పెంచాలి

### ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జానిరెడ్డి




**మిర్యాలగూడ నవభూమి జూలై 30:-** మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో కిలో మీటర్ రాబడి, ఆక్యుపెన్సీ రేట్ ను పెంచాలని నల్లగొండ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కె.జానారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా ముందున్న మహా ఛాలెంజ్‌పై ముఖ్యమైన సూచనలు చేశారు.శ్రావణమాసం ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు ముందుగానే సన్నాహాలు చేసుకోవాలన్నారు.ఛార్జీలు చెల్లించే ప్రయాణికుల సంఖ్యను మెరుగుపరచడం చాలా అవసరమన్నారు.ప్రతిష్టను కాపాడుకునే విధంగా, ప్రయాణికుల నుంచి వచ్చే ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకోవాలన్నారు.కండక్టర్లు, డ్రైవర్ల ప్రవర్తన ప్రయాణికుల పట్ల మర్యాదగా ఉండాలన్నారు.ముఖ్యంగా, అపఘాతాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా డిపోను ప్రమాద రహిత డిపోగా నిలుపుకోవాలన్నారు.టూరిజం ప్యాకేజీ గురించి ఎక్కువగా ప్రజలకు వెళ్లే విధంగా ప్రచారం చేయాలని సూచించారు. సూచనలను అన్ని పాటించి డిపో కిలో మీటర్ కు రాబడి (ఇపికె)ఆక్యుపెన్సీ రేట్ ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. మీటింగులో డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి ఉన్నారు.

## శ్రీనివాస క్రషర్ స్టోన్ మిల్ యాజమాన్యంపై తాసిల్దార్‌కు వినతి పత్రం అందించిన అఖిలపక్షం



**గరిడేపల్లి నవభూమి ప్రతినిధి:** గరిడేపల్లి మండలంకీతవారిగూడెంలో శ్రీనివాస క్రషర్ స్టోన్ మిల్లు ఆగడాలపై నిరసిస్తూ గ్రామ అఖిలపక్ష నాయకులు బుధవారం కేతవారిగూడెంలోని ప్రధాన జాతీయ రహదారిపై ధర్నా అనంతరం గరిడేపల్లి మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందిస్తూ క్రషర్ మిల్ యాజమాన్యం ఎన్నిసార్లు చెప్పిన వినకుండా పరిమితికి మించి తమ ఇష్టం వచ్చిన రీతిగా బ్లాస్టింగులు చేస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని వాడకూడని రసాయనాలతో బ్లాస్టింగులు చేస్తూ విషవాయువులు వెల్లువెత్తడంతో కనీసం ఊర్లో ప్రాణవాయువు కూడా పీల్చుకొని స్థితిలో ఉన్నామని వృద్ధులు పిల్లలు ఊపిరాడక చాలా ఇబ్బంది పడ్డారని ఇట్టి మిల్లు పై తగిన చట్టపరమైన చర్యలు తీసుకొని శ్రీనివాస స్టోన్ క్రచర్ మిల్లును.ఆపాలని కోరారు .

## సబ్ సెంటర్‌ను తనిఖీ చేసిన సెంట్రల్ టీం



**గరిడేపల్లి నవభూమి ప్రతినిధి:** గరిడేపల్లి సబ్ సెంటర్‌ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అధికారిని డాక్టర్ పర్వీన్ తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా అన్ని జాతీయ కార్యక్రమాల రికార్డులను ,రిపోర్టులను పరిశీలించారు. జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్య క్రమాన్ని పరిశీలించారు. మాతా శిశు సంరక్షణ కార్యక్రమాల రికార్డులను పరిశీలించారు .మరియు ఫీల్డ్ లో గృహ సందర్శనాలు చేసి కార్యక్రమంలో భాగంగా అసంక్రమిత వ్యాధులైన బిపి ,షుగర్ మందులు వాడుతున్న వారిని కలిసి వారికి అందుతున్న సేవలను గురించి అడిగారు. టీ.బి మందులు వాడుతున్న వారిని కూడా కలిసి వారికి మందులు అందే విధానాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల గురించి తెలుసుకున్నారు. ప్రజలు ప్రస్తుత సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. నరేష్ , డి పి.ఓ ఉమా గారు ,ఎన్సీడీ కోఆర్డినేటర్ సాంబశివరావు హెల్త్ సూపర్వైజర్ అంజయ్య గౌడ్ , ఏఎన్ఎం కవిత, బాలకృష్ణ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం మండల అధ్యక్షునిగా అయితే రాజు భిక్షపతి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 30:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో బుధవారం మండల రజక సంఘ సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల రజక సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షునిగా ఐతరాజు భిక్షపతి, గౌరవ అధ్యక్షునిగా చేరాల ప్రకాష్, గౌరవ సలహాదారునిగా చింతల శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా గోరుగంటి రవీందర్, చేరాల లింగయ్య, ప్రధాన కార్యదర్శి గా లింగాల మధు, సహాయ కార్యదర్శిగా చింతల ఉపేందర్, కోశాధికారిగా లింగాల సురేష్, గౌరవ సభ్యులుగా చేరాల నరసింహ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా పగడాల యాదగిరి, అమనగంటి బాల రాజు, సంగెం గణేష్, యంజాల కృష్ణ, ఎర్రబోతు మహేష్, కల్మూరు పాండు, లింగాల శ్రీనివాస్, పెద్దిరెడ్డి వెంకటేష్, చేరాల బుచ్చయ్య, గోరుగంటి దశరథ గారలను ఏ నుకోవడం జరిగినది. అలాగే అన్ని గ్రామాల అధ్యక్షులకు కూడా గౌరవ సభ్యుల హోదాను కల్పించడం జరిగినది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఐతరాజ బిక్షపతి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలోని రజకులను ఐక్యంగా ఒకే వేదికపై తీసుకువస్తూ రజకుల సమస్యల కోసం నిరంతరం పోరాడడంతో పాటు ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలను రజకులకు అందేలాగా కృషి చేస్తానని తెలిపారు.

# విజయ డైరీ డిడి కార్యాలయం తరలిపోలేదు

◆ బిఆర్ యస్ నాయకులు అవగాహన లేకుండా ఆరోపణలు ◆ మెదక్ ఎమ్మెల్యే అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి



**మెదక్ ప్రతినిధి నవభూమి:** మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు అభివృద్దే లక్ష్యం గా పనిచేస్తున్న లీడర్ అని మెదక్ నుండి విజయ డైరీ డిడి కార్యాలయం తరలిపోయిందని బిఆర్ఎస్ నేతలు అభివృద్ధి ఓర్వలేకే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావు లు అన్నారు. బుధవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజక వర్గ ప్రజల దృష్టి మళ్ళించేందుకు బిఆర్ఎస్ నేతలు మెదక్ జిల్లా నుండి విజయ డైరీ డిడి కార్యాలయంతరలిపోయిందని కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వారి కుట్రలను పటా పంచలు చేసే రోజులు ముందున్నాయనీ మెదక్ జిల్లాకేంద్రంలో త్వరలోరూ. 55కోట్ల తో త్వరలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు వారు వెల్లడించారు. బిఆర్ఎస్ హయాంలో ఎన్ని కార్యాలయాలు సిద్ధిపేట, సంగారెడ్డి కి తరలిపోయాయో బిఆర్ఎస్ శ్రేణులు చెప్పాలని మెదక్ నుంచి తరలిపోయిన కార్యాలయాలను మెదక్ కు తీసుకువచ్చేలా ఎమ్మెల్యే రోహిత్ రావు కృషి చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అబద్దాలు మానుకొని మెదక్ అభివృద్ధి పై సలహాలు ఇస్తే గౌరవిస్తామని, ఏది పడితే అది మాట్లాడితే సహించబోమని వారు హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ది పొందెందుకు బిఆర్ఎస్ నేతలు అవాస్తవాలు మాట్లాడుతున్నారని, వాటిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమనీ ధీమావ్యక్తం చేశారు.ఈ సమావేశం లో మెదక్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు లింగం ,ముత్యం గౌడ్, లక్ష్మి నారాయణ,కొర్వి రాములు, వసంత్ కుమార్, అవారి శేఖర్, సమీ, దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్, ఆంజద్, నిఖిల్ భానీ, తదితరులు ఉన్నారు.

### ఆగస్టు 5,6 తేదీల్లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద

# రాహుల్‌గాంధీ చేపట్టిన మహా ధర్నా

◆ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన వి.హనుమంతరావు:మాజీ రాజ్యసభ సభ్యులు



**సిరిసిల్ల జులై 30 నవభూమి బ్యూరో :** బీసీ కుల గణనపై కేంద్రంతో తాడోపేడో తేల్చుకుందామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ కులగణనపై ఉద్యమిస్తున్న రాహుల్ గాంధీకి 21 బిందెల పాలాభిషేకం కార్యక్రమంలో హనుమంతరావు పాల్గొని రాహుల్ గాంధీ చిత్రపటానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం హనుమంతరావు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ చదువుకోవాలని తపించిన మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో స్వాతంత్రం వచ్చినప్పటి నుండి రాహుల్ గాంధీ ఉద్యమిస్తున్నాడని గుర్తు చేశారు. బీసీలకు అనేక బాధలు ఉన్నాయని ప్రధాని మోడీని కోరిన పట్టించుకొలేదని మండిపడ్డారు. పేదల బాధలు తెలుసుకోవడానికి రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసినట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని బీసీ కులగనన జరపాలన రాహుల్ గాంధీ ఆశయమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు బీసీ కులగలన జరపాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపారన్నారు. ముస్లింల పేరుతో బీసీ కులగణను పైకి కేంద్రం కుట్ర పన్నుతున్నదని ఆర్ఎస్ఎస్ బిజెపి హిందూదేశంగా మార్చాలని చూస్తున్నారన్నారు స్వాతంత్ర పోరాటంలో గాంధీ నెహ్రూ వెంట ఎందరో ముస్లింలు నడిచారని అప్పుడే భారతదేశం సెక్యులర్ దేశంగా పిలవబడిందన్నారు. కుల గణన కోసం ఆగస్టు 5 6 తేదీల్లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రాహుల్ గాంధీ చేపట్టిన మహాధర్నాలో ప్రతి పేదవాడు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగీతం శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, సూర దేవరాజు, మైనారిటీ అధ్యక్షులు అహ్మద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

### చిల్పూర్ మండలంలో

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

◆ ఫర్టిలైజర్ షాప్,జడ్పీ హైస్కూల్,పీహెచ్సి,ఇందిరమ్మఇళ్ల పరిశీలన ◆ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్‌కి స్పెషల్ యాక్షన్ ప్లాన్

**జనగామ నవభూమి ప్రతినిధి జులై(30):** స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలోని చెల్పూర్ మండలంలో జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.కృతిమ ఎరువుల కొరతను సృష్టించిన, అధిక ధరలకు యూరియాను అమ్మిన సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ముందుగా చిన్న పెండ్యాలలో పలు ఫర్టిలైజర్ షాపులనుసందర్శించి,యూరియా స్టాక్ను పరిశీలించారు.రోజువారీగా స్టాకు వివరాలను బోర్డుపైన ప్రదర్శించాలన్నారు.జిల్లాలో ఎరువుల కొరతలేదని,ఎవరైనా కృత్రిమఎరువుల కొరతను సృష్టిస్తే చర్యలుతీసుకుంటామనిఅన్నారు రైతులు డీలర్ల వద్ద కొనుగోలు చేసే విత్తనాలుఎరువులకుసంబంధించి రసీదులను విధిగా తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా ఫర్టిలైజర్ దుకాణదారులు విధిగా స్టాక్ బోర్డును అందరికీ కనపడే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎరువుల కొరత ఎవ్వరు సృష్టించకుండా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం జడ్పీ హైస్కూల్కు కలెక్టర్ వెళ్ళి మెనూ ప్రకారం వంటలు చేసారా? లేదా?అనిఅడిగితెలుసుకున్నారు.అనంతరం పదవతరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు.ముందుగా మధ్యాహ్నం భోజన%శీ% గురించి విద్యార్థులను అడుగుతూ మెనూ ప్రకారం పెడుతున్నారా?ఏమైనా? ఇబ్బంది ఉందా?అందరూ బాగా తింటున్నారా?ఏమైనా సమస్యలు ఉంటే చెప్పండని విద్యార్థులను అడిగారు. అందుకు విద్యార్థులు బదులిస్తూమెను ప్రకారం భోజనం పెడుతున్నారని, పరిశుభ్రంగానే వండుతున్నారని, రుచికరంగానే ఉంటుందని తెలిపారు.అందరూ బాగాతినాలని బాగా చదవాలని ఏదైనా సబ్జెక్టులో ఇబ్బంది కలిగితే వెంటనే సంబంధిత ఉపాధ్యాయ దగ్గరికివెళ్లి మరొకసారి.ఆచాప్టర్ని ఒకటికిరెండుసార్లు చెప్పించుకోవా లన్నారు.ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతోఎప్పటి కప్పుడు మాట్లాడుతూ,వాళ్లు ఏసబ్జెక్టులైతే వీక్గా ఉంటారో ఆసబ్జెక్టు పైన అదనపుతరగతులను నిర్వహించాలన్నారు.పదవ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అందుకోసం ఇప్పటి నుండే ఒక కార్యచరణను రూపొందించుకోవాలన్నారు. ప్రతి సబ్జెక్టుని ఒకటికి రెండుసార్లు రివిజన్ చేసుకోవాలని, అలా చేసుకుంటేనే ఎలాంటి టెన్షన్ లేకుండా పరీక్షలను ప్రశాంతంగా రాసేంత మనోధర్యం కలుగుతుంది అన్నారు.స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ కోసంప్రత్యేకకార్యాచరణ తయారు చేయాలనీ ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం మల్కాపూర్ పీహెచ్సిని కలెక్టర్ సందర్శించి..సీజనల్ వ్యాధులపై తీసుకుంటున్న చర్యల గురించి వైద్యఅధికారులను అడిగితెలుసు కున్నారు.ఓపిసిబ్బంది అటెండెన్స్ తదితర రిజిస్టర్లను, మందుల నిలవలను, ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న పెషేంట్లను పరిశీలించారు.మలేరియా ,డెంగ్యూ, చికెన్ గున్యా, పరీక్షలు పెరగాలని వర్షాకాలం ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం ఉంటేనే...సిబ్బందికి సెలవు మంజూరుచేయాలన్నారు.ఒకేరోజు ఐదుగురి సిబ్బందికి సెలవులు మంజూరు చేసిన మెడికల్ ఆఫీసర్ మీద కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే ఆఅధికారికి మెమో ఇవ్వాలని డీఎంహెచ్ఓని ఆదేశించారు.టీబి స్క్రీనింగ్ బాగా జరుగుతుందని క్యాంపులు ఇంకా ఎక్కువ నిర్వ హించాలని సూచించారు.ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇసుక, మొరం ఎక్కడ తీసుకొస్తున్నారని, ఏమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయా? అని లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.మేస్త్రిలతో పంచాయతీ సెక్రటరీలు సమావేశాన్ని ఏర్పరచుకొని త్వరగా నిర్మాణాల ప్రక్రియ జరిగేలాచూడాలన్నారు.దశల వారీగాపూర్తవుతున్ననిర్మాణాలకు సంబంధించిన ఫోటోలను ఎప్పటి కప్పుడు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని లబ్ధిదారులకు త్వరగా నగదుజమఅయ్యేలాచూడాలని అన్నారు.చివరగా రాజవరంలోని ప్రైమరి పాఠశాలను.ఆతర్వాత అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి.. చిన్నారులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు.అంగన్వాడిలో మీరేం నేర్చుకున్నారో చెప్పండని చిన్నారులను అడిగితెలుసుకొని డ్రాయింగ్ వేస్తున్న పిల్లలను పరిశీలించారు ఈకార్యక్రమంలో వ్యవసాయ,విద్య,మెడికల్ శాఖ అధికారులు పాల్గొన్నారు








## కార్యకర్త కుటుంబాలకు అండగా ఉంటాం

### యూత్ అధ్యక్షుడు దండెర రాజేందర్



**పలిమెల, జులై 30, నవభూమి:** మండలంలోని సర్వాయిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుమ్మరి రవి అనారోగ్య కారణాల వల్ల ఇటీవలే మృతి చెందగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ పలిమెల మండల అధ్యక్షులు దండెర రాజేందర్ వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులు ఎవరు అధైర్య పడవద్దని, వారికి అన్ని విదాలుగా అండగా ఉంటామని, ఏ కష్టం వచ్చినా స్వంత వారిలా కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దశదినకర్మ కార్యక్రమం సహాయంగా 1 క్వింటలు బియ్యం, 10 లీ వంట నూనె అలాగే కొన్ని కూరగాయలు అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుర్గం ఆనంద్, బౌతు రాంచందర్, బౌతు సమ్మయ్య, కుమ్మరి మల్లయ్య, సిరిశెట్టి రాజన్న, లంగారి రాజు, లంగారి ఉపేందర్, తిప్పనపెల్లి సమ్మయ్య, బోర్కరి నారాయణ, రొక్కల గణపతి, సత్యం, సురేష్, సారయ్య, జయాకర్ మరియు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

### వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దాసరి సంతోష్

**పలిమెల-నవభూమి:** కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా



నియమితులైన దాసరి సంతోష్ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. దాసరి సంతోష్ మాట్లాడుతూ కాటారం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైనటువంటి పంతకని మంజుల కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.గ్రామం అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం ఈ అవకాశం ఎంతో గొప్పదిగా భావిస్తూ, తనకు ఇచ్చిన ఈ బాధ్యతను న్యాయంగా నిర్వహిస్తానని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా తనకు మద్దతుగా నిలిచిన మండల ప్రజలకు, నాయకులకు, స్నేహితులకు మరియు కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## కుర్తివాడ పాఠశాలకు పోడియం బహుకరణ




**పాపన్నపేట-నవభూమి:** మండల పరిధిలోని కుర్తివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008- 09 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు బుధవారం ఆ పాఠశాలకు పోడియం ను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు పూర్వ విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ చేయూతనందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితోపాటు పూర్వ విద్యార్థులు నవీన్ రెడ్డి, క్రిష్ణ, బాలయ్య, సతీష్ తో పాటు సిఆర్పి దేవయ్య ఉన్నారు.

## మెదక్ ఆర్డీవో రమాదేవికి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి

### అభినందించిన జిల్లా కలెక్టర్



**మెదక్ ప్రతినిధి నవభూమి:** మెదక్ ఆర్డీవో రామ దేవి కి స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ గా పదోన్నతి లభించింది.ఇటీవల ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్లు గా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 46 మందికి పదోన్నతి కల్పించింది. ఇందులో మెదక్ ఆర్డీవో రమాదేవికి పదోన్నతి రావడం పట్ల వివిధ శాఖల జిల్లా అధికారులు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి పొందిన రమాదేవి బుధవారం జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదోన్నతి బాధ్యతలను మరింత రెట్టింపు చేస్తుందని రెవెన్యూ పరంగా ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడంలో రమాదేవి సేవలు. అభినందనీయమన్నారు.

నవభూమి
www.navabhoomi.in
8 | హైదరాబాద్ | గురువారం | 31, జూలై,2025

# నిజమైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి



**చిన్నంబావి జూలై 30 నవభూమి:** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ నాయకులు మునిస్వామి అన్ని పార్టీల ఆధ్వర్యంలో కొప్పునూరు గ్రామంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా బీఎస్పీ నాయకులు మునిస్వామి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్నా వారికి ఇందిరమ్మ కమిటీలు అన్యాయ%శీ% చేశాయని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇండ్లు ఇస్తామని చెప్పడం సిగ్గుచేటు ఇందిరమ్మ ఇండ్ల లిస్టును అధికార పార్టీ నాయకుల ఇళ్లల్లో తయారు చేస్తున్న వైనం సొంత మండలంలో నిజమైన పేదలకు ఇండ్లు ఇవ్వని మంత్రి అనుచర గణం కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఇండ్లు ఇస్తామని చెప్పడం అధికార పార్టీ నాయకుల అహంకారానికి నిండు నిదర్శనం. ఇందిరమ్మ ఇండ్ల లిస్టును ప్రజల ముందు పెట్టాలని అలాగే తయారు చేసిన లిస్టును వెంటనే రద్దుచేసి నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వాలని సూచన ప్రజాపాలన పేరుతో ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల పేరుతో అధికార పార్టీ నాయకుల ఇళ్లల్లో ఇందిరమ్మ ఇండ్ల లిస్టును తయారు చేయడమేనా ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం అంటే అధికారులు నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేవరకు కొప్పునూరు లో నిరసన కార్యక్రమాలు ఆగవు నీ సందర్భంగా తెలియజేశారు. ఈ యొక్క నిరసన కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులు వడ్డేమాన్ నరసింహ, నాగేంద్రమ్, సందేపోగు నరసింహ, శీను, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సమగ్రాభివృద్ధిలో భాషోపాధ్యాయుల పాత్ర కీలకం



**మహాముత్తారం జులై30 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదు మండలాల ( మహాదేవపూర్, పలిమెల, కాటారం, మలహర్ రావు మహాముత్తారం ) తెలుగు భాష ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం స్థానిక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జాటోత్ రామ్ సింగ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ సింగ్ మాట్లాడుతూ.... నేటి సమాజం, పరుగులు పెడుతున్నటువంటి క్రమంలో సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను కాలానుగుణ పరిస్థితులకు అనుగుణంగా కొనసాగిస్తూ, విద్యార్థి సమగ్ర అభివృద్ధిలో బాషోపాధ్యాయుల బోధన చాలా కీలకమన్నారు. ఐదు మండలాలకు సంబంధించి భాషో పాధ్యాయుల బోధన మెలకువలకు సంబంధించి, భాషా సామర్థ్యాల సాధింపు మరియు విషయ అవగాహన చాలా అవసరమని తెలిపారు. ఈ సమావేశానికి భాష ఉపాధ్యాయులతో పాటు డిఆర్పి రాజు నాయక్, ఆర్పీలు నల్లగొండ సురేష్, దారం రాజబాపు తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు హట్కర్ దేవ్ సింగ్, జయ మధుకర్ రావు, భూక్య మంజుల, జ్యోతి, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి



**కాటారం,జూలై 30 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని జాదురావుపేట,చిదినపల్లి గ్రామ పంచాయతీ లలో ఇటీవల కాలంలో నమోదైన డెంగ్యూ జ్వర కేసుల ఇండ్లను బుధవారం రోజున జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి సందర్శించారు.డెంగ్యూ జ్వర బాధితులను ఆరోగ్య వివరాలను అడిగి తెలుసు కున్నారు.వారికి అందించే వైద్య సేవల గురించి తెలుసుకుని వారికి మనోధైర్యం కల్పించారు.అదే విధంగా గ్రామాలలో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి తగు సూచనలు సలహాలు సూచించారు.ఈ కార్య క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, మండల పంచాయతీ అధికారి వీరస్వామి, కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక, పంచాయతీ కార్యదర్శులు,ఏఎన్ఎం లు,మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షునిగా శ్రీనివాస్ నాయక్ ఎన్నిక



**మహాముత్తారం జులై30 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షునిగా మాలోత్ శ్రీనివాస్ నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ ఆయనకు అందించారు. మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామానికి చెందిన శ్రీనివాస్ నాయక్ గత 15 సంవత్సరాలుగా లంబాడీ హక్కుల పోరా సమితి ఉద్యమంలో జాతి కోసం నిరంతరం కృషి చేస్తూ ఎన్నో పోరాటాలలో పాల్గొన్నారు. తన కృషికి తగిన పదవి రావడం పట్ల శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తనను జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ కు మరియు జాతీయ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కారారం లైబ్రరీని సందర్శించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్

**కాటారం,జూలై 30 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని లైబ్రరీని బుధవారం రోజున భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు సందర్శించారు.ఈ సందర్భంగా చైర్మన్ రాజబాపు మాట్లాడుతూ కాటారం లైబ్రరీలో పాఠకులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఉద్యోగులు సక్రమంగా హాజరు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.త్వరలోనే కాటారం లైబ్రరీ రూపు రేఖలు మారుస్తానని తెలిపారు.



## నూతన టీఆర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఝాన్సిరెడ్డి



**పాలకుర్తి నవభూమి జూలై 30:** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం, రామచంద్రపురం క్రాస్ కొలుకొండ గ్రామంలో టీఆర్ సంస్థకు చెందిన నూతన ఫిల్లింగ్ స్టేషన్‌ను,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి బుధవారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ ఫిల్లింగ్ స్టేషన్‌ను పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యవసాయ వేత్త మారేటి మల్లారెడ్డి ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంత అభివృద్ధికి ఇటువంటి సేవా కేంద్రాలు కీలకమని, నాణ్యమైన ఇంధన సౌకర్యాలు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందని, ఈ ఫిల్లింగ్ స్టేషన్ స్థాపనతో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఇలాంటి పరిశ్రమల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని,ఈ ప్రయోజనాలను ప్రజలకందించేందుకు ముందు కొచ్చిన మారేటి మల్లారెడ్డిని అభినందిస్తున్నామని తెలిపారు.అనంతరం ఫిల్లింగ్ స్టేషన్ యజమానులు ఝాన్సీరెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతు సంఘాల ప్రతినిధులు,యువజన నాయకులు,ప్రజలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 30ఏళ్లు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవకు కార్పొరేషన్ పదవి ఇవ్వాలి



**పాలకుర్తి నవభూమి జులై(30)** రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ కోసం గత ముప్పై యేండ్ల నుంచి అహర్నిశలు సేవతో కృషి చేసిన గుర్తింపుకురాష్ట్రంలో కార్పొరేషన్ పదవినిఇప్పిచాలని కోరుతూ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల .యశస్వినిరెడ్డికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందనీ రాష్ట్ర ఓబిసి సెల్ కో ఆర్డినేటర్,మాజీ వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి, పులి.గణేష్ గౌడ్ తెలిపారు.గత ముప్పై యేండ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సేవలను చేస్తూ అనేక అవక తవకలు ఇబ్బందులను ఏదుర్కొన్నానని కష్టాన్ని గుర్తించి ప్రభుత్వం కార్పొరేషన్ పదవిని ఇప్పించాలనివేడుకుంటున్నానని ఆవేదనతో తెలిపారు.ఈకార్య క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక.సత్యనారాయణ,,పాలకుర్తి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగిరగాని.కుమారస్వామి ప్రసాద్రెడ్డి, దేశగాని నాగరాజు, జిల్లాఎస్సీసెల్ ఉపాధ్యక్షులు బైకానీ. ఐలేష్ మండల బీసీ సెల్ అధ్యక్షులు పెనుగొండ రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## సాగర్ ఎడమ కాల్వలో ఈతకు వెళ్లిన ఇద్దరిలో ఒకరు గల్లంతు



**మిర్యాలగూడ నవభూమి జూలై 30:-** మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడు తండా వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాల్వలో ఈతకు వెళ్లిన ఇద్దరిలో ఒకరు కొట్టుకుపోయి గల్లంతు కాగా మరొకరు రక్షింపబడ్డారు. తక్కెలపాడుకు చెందిన చౌగాని శంకర్, రమేశ్‌లు కాల్వలో ఈతకు కాల్వలో దూకారు. కాల్వ నీటి ప్రవాహ వేగాన్ని తట్టుకోలేక, ఈద లేక శంకర్(38) కొట్టుకు పోయి గల్లంతు కాగా రమేష్‌ను కాల్వ కట్టపై ఉన్న గ్రామస్థులు కాపాడారు. జరిగిన విషయాన్ని రూరల్ పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ లక్ష్మయ్య సిబ్బందితో శంకర్ కోసం గాలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు టిడిపి శ్రేణులు సిద్ధం కావాలి

**మిర్యాలగూడ నవభూమి జూలై 30:-**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని టీడీపీ రాష్ట్ర పార్టీ మాజీ అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం నల్గొండ పార్లమెంట్ టిడిపి కార్యాలయంలో సూర్యాపేట నియోజకవర్గ మాజీ ఇంచార్జి నాతల రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన పార్లమెంట్ స్థాయి సమావేశం లో అయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా టిడిపిని బలోపేతం చేసే దిశ లో పార్టీ అధినేత యోచిస్తున్నారని అన్నారు. నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడిగా కార్యకర్తలతో సత్సంబంధాలు కల్గి అందరిని గుర్తించే నాయకుడిని, సమర్ధవంతంగా పార్టీని నడిపించే వారికి పార్టీ పగ్గాలు ఇస్తామన్నారు. తగిన వ్యక్తిని ఎవరిని నియమించినా అధిష్టా నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలన్నారు. బనకచర్ల మీద బిఆర్ఎస్ చేస్తున్న రాద్ధాంతం జల వివాదం కాదని, మరొకసారి తెలంగాణ వాదాన్ని అడ్డం పెట్టుకొని పొలిటికల్ డ్రామా చేస్తుందని విమర్శించారు. పార్లమెంట్ పరిధిలో పెండింగ్ ఉన్న మండల కమిటీలు 10 రోజుల్లో పూర్తి చేసి రాష్ట్ర పార్టీకి పంపించాలని జిల్లా నాయకులకు సూచించారు. స్థానిక ఎన్నికల్లో టిడిపి బలంగా ఉన్నస్థానాల్లో పోటీ చేసే విధంగా నాయకులూ కార్యకర్తలు సమాయత్తం కావాలన్నారు. సమావేశంలో నల్గొండ నియోజకవర్గ మాజీ ఇంచార్జి ఎల్వి యాదవ్, నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఇంచార్జి మువ్వా అరుణ్ కుమార్, దేవరకొండ నియోజకవర్గ మాజీ ఇంచార్జి వస్కుల కృష్ణయ్య, రాష్ట్ర నాయకులూ ముత్తినేని సైదేశ్వర్ రావు, బయ్యా నారాయణ, కాసుల సత్యం, నాయకులూ జడ రాములు యాదవ్, మాన్యనాయక్, జంగయ్య, ఇంజమూరి వెంకటయ్య, ఆకునూరి సత్యనారాయణ, గుండు వెంకటేశ్వర్లు, వాసు పాల్గొన్నారు.



## మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

### అవగాహన కల్పిస్తున్న ఎస్సై వి వెంకటయ్య




**సూర్యాపేట ప్రతినిధి జూలై 30 (నవభూమి)** మానవ అక్రమ రవాణాను అరికట్టాలని సూర్యపేట రూరల్ ఎస్సై వి వెంకటయ్య అన్నారు బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డావలప్ మెంట్ (ఎయిడ్ సంస్థ) ఆధ్వర్యంలో ప్రపంచ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సు ఆయన పాల్గొని మాట్లాడుతూ . 2013 జూలై 30న ఐక్యరాజ్యసమితి మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం గా ప్రకటించిందని అన్నారు. మానవ అక్రమ రవాణా చేయడం ఘోరమైన నేరం అని వ్యాపారంలో కొనేవారు అమ్మేవారు వస్తువులు ఉన్నట్లుగానే మానవ అక్రమాణాల్లో మనుషులనే వస్తువులుగా అమ్మకం చెంది మోసపోతున్నారు బెదిరించడం ,బలవంతం చేయడం , మోసం చేయడం అపహరించడం అక్రమ రవాణాకు ప్రేరేపించడం చట్ట ప్రకారం నేరమని అన్నారు మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్సై రహీముద్దీన్, హెడ్ కానిస్టేబుల్ హేమ చందర్ పిల్లే, డి సి పి యు సీఎల్పీఓ శోభారాణి, ఉమెన్ పోలీస్ బి.రోజా,లేబర్ డిపార్ట్మెంట్ సభ్యులు సందీప్,, చైల్డ్ లైన్ సభ్యులు ఉమా మహేశ్వరి, ఎయిడ్ సంస్థ టీం సభ్యులు ఒగ్గు సోమన్న, అలేందర్, వెంకటేష్, సుజాత, ఆర్టీసీ డ్రైవర్లు ప్రజలు పాల్గొన్నారు

## ఆగస్టు 1న బీసీ ఐక్య కులాల సమావేశాన్ని జయప్రదం చేయండి

### బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**నేరేడుచర్ల జులై 30 ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ఆగస్టు ఒకటవ తేదీ నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని బీసీ కులాల ముఖ్య నాయకుల సమావేశాన్ని నేరేడుచర్లలోని జాన్ పహాడ్ రోడ్డులో గల విశ్వబ్రాహ్మణ సత్రంలో ఏర్పాటు చేయనున్నట్లు బీసీ నేత ధనుంజయ నాయుడు తెలియజేశారు బుధవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని బీసీ కార్యాలయం శ్రీకాంతాచారి భవన్ లో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే అవసరం పై ఈ సమావేశంలో చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించదున్నామని, ఇప్పుడు గాని బీసీలు 42 శాతం రిజర్వేషన్లు సాధించలేకపోతే బీసీలు మరో 10 సంవత్సరాలు పాటు వెనుకబాటు తనానికి గురువుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు అలాగే పట్టణ అభివృద్ధి కొరకు బీసీలు చేయాల్సిన పోరాట గురించి కూడా చర్చించనున్నామని ఆయన తెలిపారు నేరేడుచర్లకు నాలుగు లైన్ల రోడ్డు వేయనున్నట్టు వార్తలు వస్తున్నాయని అందువల్ల నేరేడుచర్లకు బైపాస్ రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఉన్నదని అందుకు తగు కార్యాచరణ రూపొందించుకోనునట్లు ఆయన తెలిపారు నేరేడుచర్లలో రోడ్డుకు ఒకవైపు బీసీ కులాల వారు చేతి వృత్తులు చేసుకొని జీవిస్తున్నారని ఇప్పటికే వారు ఎంతో నష్టపోయి ఉన్నారని అందువల్ల బైపాస్ రోడ్డు నిర్మాణ%శీ% కొరకు స్థానిక మంత్రితో పాటు పార్లమెంటు సభ్యుడు కూడా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## యువత మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి

### రూరల్ సీఐ రాజశేఖర్




**పెన్‌పహాడ్ ప్రతినిధి జూలై 30 (నవభూమి):** మండల పరిధిలోని దోసపాడు గ్రామంలో ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి రూరల్ సీఐ రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ ప్రజలకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుత వాతావరణం లో ఉండాలి అని అలాగే సైబర క్రైమ్ గురించి రోడ్డు భద్రత గురించి తల్లి దండ్రుల పిల్లల్ని గమనిస్తూ క్రమశిక్షణ గా పెంచాలని మత్తు పానీయాలను ఎవరైనా సేవించిన వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని అవగాహనా కల్పించారు ఈ కార్యక్రమం లో ఎస్సై గోపిక్రిష్ణ హెడ్ కానిస్టేబుల్ మురళి కానిస్టేబుల్ భూపాల్ శ్రీను పాల్గొన్నారు

## సాగర్ ఎడమ కాల్వలో ఈతకు వెళ్లిన ఇద్దరిలో ఒకరు గల్లంతు

### రక్షింపబడ్డ మరొకరు

**మిర్యాలగూడ నవభూమి జూలై 30:-** మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడు తండా వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాల్వలో ఈతకు వెళ్లిన ఇద్దరిలో ఒకరు కొట్టుకుపోయి గల్లంతు కాగా మరొకరు రక్షింపబడ్డారు. తక్కెలపాడుకు చెందిన చౌగాని శంకర్, రమేశ్ లు కాల్వలో ఈతకు కాల్వలో దూకారు. కాల్వ నీటి ప్రవాహ వేగాన్ని తట్టుకోలేక, ఈద లేక శంకర్(38) కొట్టుకు పోయి గల్లంతు కాగా రమేష్ ను కాల్వ కట్టపై ఉన్న గ్రామస్థులు కాపాడారు. జరిగిన విషయాన్ని రూరల్ పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ లక్ష్మయ్య సిబ్బందితో శంకర్ కోసం గాలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## గానుగపహాడ్-చీటకోడూర్ వంతెనలను నిర్మించాలి



**జనగామ నవభూమి ప్రతినిధిజులై(30):**జిల్లాలోని గానుగ పహాడ్ చీటకోడూరు ప్రాంతంలో ప్రభుత్వం వెంతేనలను నిర్మించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ గేట్ సమీపంలో నిరాహారదీక్షలుచేపట్టారు.ఈకార్యక్రమంలో యాసరపు కర్ణాకర్, జిల్లామాదిగ మేధావుల లాఫోరం అధ్యక్షులు గొంగళ్ల.కుమార్ తదితరులు పాల్గొన్నారు

## నూతన బాధ్యతలు స్వీకరించిన డైరెక్టర్లకు సన్మానం



**మహాముత్తారం జులై30 నవభూమి:** కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మహాముత్తారం మండలనికి చెందిన డైరెక్టర్ లు జాటోత్ రాజారాం నాయక్, పాగె రాజయ్యలు బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన సభ్యులను మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశిరాజ్, మాజీ సర్పంచ్ దాదు నాయక్, మండల పార్టీ ఉపాధ్యక్షులు రాజు నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నందు నాయక్, మోతీలాల్, పెగడపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రామగిరి రాజయ్య, గ్రామ మహిళా కమిటీ అధ్యక్షురాలు రమాదేవి, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు వావిళ్ళ మధుకర్, నాయకులు పుల్యాల రాజయ్య, తైనేని సమ్మయ్య, జాటోత్ బలరాం నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు, వావిళ్ళ రవీందర్, పోరిక జగన్, గూగులోత్ ఎం సింగ్, ముక్లోత్ సునీల్, మరియు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల



**కాటారం,జూలై 30 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నూతనంగా నియామకం అయిన కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య సతీమణి పంతకాని తిరుమల బుధవారం రోజున కాటారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఫైల్ పై మొదటి సంతకం చేసి చార్జి తీసుకున్నారు. బుధవారం ముహూర్తం బాగుండడంతో మార్కెట్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వ్యవసాయ శాఖ అధికారుల నుండి పూర్తి బాధ్యతలు స్వీకరించారు.అతి త్వరలోనే నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో నిర్వహించ బడునని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్య క్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కి నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సబ్యులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మోసపోయామన్న నడవలేని వృద్ధ దంపతుల మొర ఆలకించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, జూలై 30:-** బిడ్డ, కొడుకు చేతిలో మోసపోయామని ప్రత్యేక ప్రజావాణిలో పండు ముసలి దంపతుల మొరను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆలకించారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా బుధవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామపంచాయతీ ఆలగడప క్యాంపులో నివసిస్తున్న యాట్ల దుర్గమాంబ వృద్ధురాలు నడవలేని స్థితిలో ఉన్న భర్త యాట్ల నరసింహమూర్తి తాము మోసపోయామని ఫిర్యాదు చేశారు. వృద్ధదంపతుల వద్దకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ వెళ్లి స్వదస్థురితో వారి ఫిర్యాదును రాసి సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తో కలిసి స్వీకరించారు. సర్వే నంబర్ 543/2లో ఉన్న 4.25ఎకరాల భూమిలో తనకున్న నలుగురు సంతానంలో పెద్ద కుమారుడు యాట్ల శ్రీనివాసరావు తన భార్య పేరిట 2 ఎకరాలు, కూతురు ఈదర భారతి అలియాస్ సుబ్బలక్ష్మి భర్త వీరభద్రరావు లు మోసపూరితంగా 2 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఉన్న భూమి కాస్త ఇద్దరు తీసుకున్నారని తమను పోషించడం లేదన్నారు. తమకు న్యాయం చేయాలని వారు ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను వేడుకున్నారు. 15 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని వృద్ధ దంపతులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ హామీ ఇచ్చారు.

